క్లుప్తంగా

పాఠశాలల తనిఖీ

ఆత్మకూరు(ఎం): మండలంలోని సర్వేపల్లి, రహీంఖాన్‌పేట ప్రాథమిక పాఠశాలలను ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు , మధ్యాహ్న భోజనం రిజిష్టర్‌లను పరిశీలించారు. విద్యార్థులకు మోనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వివరించి విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు శ్రీనువాసరెడ్డి, బి. మాలతి తదితరులు ఉన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీకంఠమహేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో చేపట్టిన సీసీరోడ్డు పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు సందగ్ల విజయసతీష్, కొయ్యడ సైదులుగౌడ్, ఎండి.బాబాషరీఫ్, గౌడ సంఘం నాయకులు చింతకింది అంజయ్య, బత్తుల లక్ష్మయ్య, చెవగోని వెంకటేశం, ఊడుగు శ్రీనివాస్, తొర్పునూరి వెంకటేశం, రమేష్, సత్యనారాయణ, మల్లేష్, స్వామి, ఇస్తారి, వర్కాల రవి, బొంగు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలి

చౌటుప్పల్ : రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2013-భూసేకరణ చట్టం ప్రకారంగా రీజినల్ రింగ్ రోడ్డు భూనిర్వాసితులకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎండీ.పాష, బూరుగు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, మోహన్, బాలయ్య, సుదర్శన్, శ్రీశైలం, శ్రీను, శివ, నందీశ్వర్, సబిత, పద్మ, వెంకటేశం, యాదయ్య పాల్గొన్నారు.

మార్కెట్ ధర ప్రకారమే నష్టపరిహారం ఇవ్వాలని వినతి

వలిగొండ : రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ ధర ప్రకారం ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని పలువురు భూ నిర్వాసితులు కోరారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో రీజినల్ రింగ్ రోడ్డు భూములు కోల్పోతున్న పహిల్వాన్ పురం గ్రామ రైతులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆర్డీఓ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులకు రిజిస్ట్రేషన్ విలువకు మూడింతల నష్టపరిహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. రైతుల డిమాండ్ల నివేదికను ఉన్నతాధికారులకు పంపించి వారి ఆదేశాల ప్రకారం నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, శర్మ ఆర్ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, మనోహర్ తదితరులుపాల్గొన్నారు.

రూ.10 నాణేల చెల్లుబాటుపై అవగాహన ర్యాలీ

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 27వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పట్టణ కేంద్రంలో బ్యాంకు ఆధ్వర్యంలో రూ.10నాణేల చెల్లుబాటుపై వ్యాపారస్తులు, ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ చైర్మన్ తడక రమేశ్, సీఈఓ సీత శ్రీనివాస్ , వైస్‌చైర్మన్ రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు బాలసుబ్రమణ్యం, హరిశంకర్, సూరెపల్లి రమేశ్, రాపోలు వేణు, కావ్య, కర్నాటి భార్గవి, ఎల్లస్వామి, నర్సింహ, భాస్కర్, మధుసూధన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లు చేసిన ఆరోపణలు అవాస్తవం

మోత్కూరు: మోత్కూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు తనపై చేసిన ఆరోపణలు అవాస్తవమని మోత్కూరు సీడీపీఓ జ్యోత్స్న తెలిపారు. మంగళవారం ఆమె స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. సీడీపీఓ వేధింపులతో ఒత్తిడికి గురవుతున్నామని అంగన్‌వాడీ టీచర్లు తనపై చేసిన ఆరోపణలను ఖండించారు. గత ఆగస్టు 28న అప్పటి జిల్లా పీడీ కృష్ణవేణి పాటిమట్ల, దాచారం అంగన్‌వాడి కేంద్రాలను సందర్శించారని, ఈ సందర్భంగా దాచారం అంగన్‌వాడీ కేంద్రంలో గుడ్లు దుర్వాసన వచ్చాయని, టీహెచ్‌ఆర్ లబ్ధిదారులకు ఇవ్వకుండా వారి సంతకాలు పెట్టుకుందని స్టాక్ రిజిస్టర్‌లో ఖర్చు చూపించారని తదితర వాటిపై ఆమె మందలించారని తెలిపారు. ఈమేరకు షోకాజ్ నోటీస్ జారీ చేయమని పీడీ తనను ఆదేశించారని పేర్కొన్నారు. విధులు సక్రమంగా నిర్వర్తించాలని, అలసత్వం వహించొవద్దని పలువురు అంగన్‌వాడి టీచర్లను హెచ్చరించడంతో తమను వేధిస్తుందని ఆరోపణలు చేస్తున్నారని సీడీపీఓ తెలిపారు.

సాహితీ దశాబ్ది ఉత్సవాలు జయప్రదం చేయాలి

మోత్కూరు: నల్లగొండలో వచ్చే నెల 3న జరిగే తెలంగాణ సాహితీ దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆ సంస్థ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్ కోరారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా డిగ్రీ, పీజీ విద్యార్థులకు నిర్వహిస్తున్న కవితల పోటీ కరపత్రాన్ని మంగళవారం మోత్కూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి ఆవిష్కరించారు. 25వ తేదీ నాటికి కవితలను వాట్సాప్ ద్వారా 98482 28004నంబర్‌కు పంపాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా భారతి సాహితీ సంస్థ అధ్యక్షులు అరవిందరాయుడు, సంతోష్, చొగోని సత్యం గౌడ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

అధ్వానంగా గ్రామీణ రోడ్లు

- కంకరతేలి గుంతలమయంగా మారిన రహదారులు
- ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోని వైనం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



గుంతలమయంగా కొరటికల్‌-పల్లెపహాడ్ రోడ్డు



రహీంఖాన్‌పేట రోడ్డు దుస్థితి ఇలా..

ఆత్మకూరు(ఎం): మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు గుంతలమయంగా మారి అధ్వానంగా తయారయ్యాయి. నిత్యం వందల సంఖ్యలో వాహనాలతో రద్దీగా ఉండే ప్రధాన రహదారుల్లో సైతం అడుగడుగున గుంతలే దర్శనమిస్తున్నాయి. రాత్రి సమయాల్లో ఎత్తుపల్లాలుగా మారిన రోడ్లపై ఏర్పడిన గుంతలు కనిపించక వాహనదారులు వాహనదారులు, ప్రజలు తీవ్రఅవస్థలు పడుతున్నారు. చిన్నపాటి వర్షం కురిసిన రోడ్డుపై ఏర్పడిన గుంతలు వర్షపు నీటితో నిండి ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

మండలంలో రోడ్ల దుస్థితి ఇలా..

మండల కేంద్రం నుంచి పలు గ్రామాలకు ఉన్న మట్టి రోడ్లను గతంలో బీటీ రోడ్లుగా మార్చారు. అయితే ఏళ్ల ఈ రోడ్లు మరమ్మతులకు నోచుకోక పోవడంతో పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో అధ్వానంగా మారికి రోడ్లపై ప్రయాణించాలంటే వాహనదారులు జంకుతున్నారు. ప్రధానంగా మండలంలోని కొరటికల్ నుంచి పల్లెపహాడ్ వరకు, తొర్రూరు-వలిగొండ క్రాస్ రోడ్డు నుంచి పల్లెర్ల వరకు, కూరెల్ల నుంచి రాఘవాపురం వరకు, సింగారం నుంచి మోదుగుకుంట వరకు, కప్రాయపల్లి నుంచి పారుపల్లి వరకు, రాయిగిరి-మోత్కూరు రోడ్డు నుంచి రహీంఖాన్‌పేట వరకు రోడ్లు బీటీ లేచిపోయి కంకరతేలాయి. రోడ్లన్నీ పూర్తిగా దెబ్బతినడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉన్నా అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోవటం లేదని ఆయా గ్రామాల ప్రజ లు, వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం

ఆత్మకూరు(ఎం) నుంచి పల్లెపహాడ్ వరకు బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతింది. గుంతలమయంగా మారిన రోడ్డుపై ప్రయాణించ లేక ఇబ్బందులు పడుతున్నాం. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టడంతో పాటు ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.



– కాలె మల్లేశం, పల్లెపహాడ్

ప్రతిపాదనలు పంపాం

మండలంలోని దెబ్బతిన్న గ్రామీణ రోడ్లను గుర్తించి ఎంఆర్ గ్రాంట్ కింద నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాం. ఉన్నతాధికారుల వద్ద ఫైల్ ఉంది. రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరైతే మరమ్మతు పనులు చేపడుతాం.



– సునిత, పీఆర్ ఏఈ

ఆడపిల్లలకు రక్షణ కల్పించడంలో విఫలం

భువనగిరి : ఆడపిల్లలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాదురి చంద్ర అన్నారు. పట్టణంలోని బాలసదన్‌లో అనాథ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో రైతు బజార్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇతరులను బాలసదన్‌లోకి అనుమతించిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. డీసీపీఓను వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. బాలసదన్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు వాచ్‌మెన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాణి, శ్రావణి, ఉపాధ్యక్షురాలు మాదవి, కార్యదర్శి లక్ష్మి, పట్టణ కమిటీ అధ్యక్షురాలు మల్లిక, నాయకులు పట్నం కపిల్, నరేష్, మంగు నర్సింహ, లాస్య, మౌనిక,కృష్ణాచారి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న బీజేపీ మహిళా మోర్చా నాయకులు

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తరలించొద్దు

మోత్కూరు : మోత్కూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తరలించొద్దని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మోత్కూరుతో పాటు ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు మండలాల ప్రజలకు సౌకర్యంగా ఉన్న కార్యాలయాన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని రద్దు చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని రద్దు చేస్తే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో పసునూరు చంద్రారెడ్డి, ప్రభాకర్, పానుగుల్ల రమేష్, కురుమేటి యాదయ్య ఉన్నారు.

నేడు రెడ్ క్రాస్ సొసైటీ సర్వసభ్య సమావేశం

భువనగిరి : రెడ్ క్రాస్ జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్థానిక న్యూ వివేరా హోటల్‌లో జరిగే సమావేశానికి కలెక్టర్ హనుమంతు కే జెండగే, రెడ్‌క్రాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములు హాజరుకానున్నట్లు తెలిపారు. సమావేశంలో దిడ్డి బాలాజీ, మహేందర్‌రెడ్డి, సద్ది వెంకట్‌రెడ్డి, షేక్ హమీద్ పాష, జంపాల అంజయ్య, కోడారి వెంకటేష్, రాంరెడ్డి, ఉపేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలి

భువనగిరి : బీజేపీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలని కేంద్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన పార్టీ సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బూత్ కమిటీలు, మండల కమిటీలు సభ్యత్వ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. సభ్యత్వ నమోదుతోనే పార్టీ బలోపేతమవుతుందన్నారు. అనంతరం 24వ వార్డులోని దోబీవాడలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ప్రబారి చాడ శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, సాగర్, మల్లేశం, పడాల శ్రీనివాస్,సభ్యత్వ ప్రముఖ్ రాచకొండ కృష్ణ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు చందా మహేందర్ గుప్తా, అశోక్, శివకుమార్, సీనియర్ నాయకులు వేముల అశోక్, జగన్మోహన్‌రెడ్డి, రంగారెడ్డి, బలరాం, యాదిరెడ్డి, కపిల్, పట్నం శ్రీనివాస్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తల్లోజు ఆచారి

మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పట్టణ పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పాతగుట్టకు వెళ్లే చౌరస్తాలో భారీకేడ్లు అడ్డుపెట్టడంతో స్థానికులు, భక్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏళ్ల తరబడి పాతగుట్ట రోడ్డు గుంతలుగా పడినప్పటికీ పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. ఇప్పటికైనా గుంతల రోడ్డుకు మరమ్మతులు చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, జిల్లా సమితి సభ్యుడు బబ్బురి శ్రీధర్, మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, పేరబోయిన బంగారు, అరె పుష్ప, వెంకటేశం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గోద శ్రీరాములు

ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ



భువనగిరి : పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీపీయూఎస్ నాయకులు

భువనగిరి : పట్టణ కేంద్రంలోని గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తపస్ ఆధ్వర్యంలో మంగళవారం భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేసి, పీఆర్‌సీ అమలు చేసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం ధర్మగ్రహ దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షురాలు రేపాక ఉమ మాట్లాడుతూ ఈ నెల 28న తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేత.. నవంబర్ 5న కలెక్టరేట్ ఎదుట ధర్నా, 23న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ధర్మగ్రహ దీక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, పట్టణ నాయకులు పలుగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీపీయూఎస్ తలపెట్టిన ధర్మాగ్రహ దీక్షకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం మండల కేంద్రంలో టీపీయూఎస్ రాష్ట్ర క్రీడా విభాగం కో-కన్వీనర్ కొత్తకొండ శ్రీధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం టీపీయూఎస్ ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమ కార్యచరణ రూపొందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కప్రాయపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ..

మండలంలోని కప్రాయపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ రాష్ట్ర క్రీడా-కోకన్వీనర్ కొత్తకొండ శ్రీధర్‌తో, మండల శాఖ అధ్యక్షుడు లింగస్వామితో పాటు ఉపాధ్యాయులు సునిత, రాశి, శ్రీనువాస్, స్వామి పాల్గొన్నారు.

గడగోజు వెంకటాచారికి టీచర్స్ ఎక్సలెన్స్ అవార్డు



అవార్డు అందుకుంటున్న వెంకటాచారి

బీబీనగర్: విద్యా రంగంలో విశేష సేవలు అందించే ఉపాధ్యాయులకు శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో అందజేసే టీచర్స్ ఎక్సలెన్స్ అవార్డుకు మండల పరిధిలోని చిన్నరావులపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న గడగోజు వెంకటాచారి ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన అవార్డును అందుకున్నారు. అవార్డు అందుకున్న వెంకటాచారిని ప్రధానోపాధ్యాయులు చంద్రారెడ్డి, అరుణ, వెంకటేశ్వర్లు అభినందించారు.

నిందితుడిని శిక్షించాలి

భువనగిరి క్రైమ్ : భువనగిరి పట్టణంలోని బాలసదన్‌లో మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నేషనల్ ఉమెన్ రైట్స్ కరప్షన్ అంటీ బ్యూరో తాళ్లపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కొడారి వెంకటేశ్, పల్లగొర్ల రాందేవ్, ఎండి.ఇంతియాజ్ పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమను వ్యతిరేకిస్తూ నిరసనలు

రామన్నపేట : రామన్నపేటలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతించొద్దని వెల్లంకి మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మదూరి ప్రభాకర్‌రావు, పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జెల్లెల పెంటయ్య, కో కన్వీనర్ ఎండీ రెహాన్ డిమాండ్ చేశారు. మంగళవారం వెల్లంకి గ్రామంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదూరి ప్రభాకర్‌రావు, పున్న నారసింహ, తాటిపాముల శేఖర్‌గౌడ్, తాటిపాముల శేఖర్‌గౌడ్, నకిరేకంటి నరేందర్, గణేష్, గూని రాజు, అయిటిపాముల పెద్దులు, ఆవనగంటి నాగేష్, పున్న వెంకటేశం , వెంకటేశ్వర్‌రావు, పోచబోయిన మల్లేశం, తూడి సంజయ్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దని జనంపల్లి అఖిలపక్షం నాయకులు మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చలమల్ల లింగారెడ్డి, సంగిశెట్టి సుదర్శన్, పోచబోయిన మల్లేశం, వెంకటేశం, వంగాల యాదయ్య, బైరు రాందాస్, మండడి నర్సిరెడ్డి, నక్క మల్లయ్య, ఐలయ్య పాల్గొన్నారు.



వెల్లంకిలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న నాయకులు

సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా..

అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదనను నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కంపెనీగేటు వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లాకార్యదర్శి కల్లూరి మల్లేశం, గొరిగె సోములు, బందెల భిక్షం, గాదె నరేందర్, కృష్ణ, వంగాల మారయ్య, మారయ్య, రాము, మోటె అంజయ్య, ఏనుగు నర్సింహ పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమను అడ్డుకుంటాం

మండలంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును అడ్డుకుంటామని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు జినుకల ప్రభాకర్, గంగుల వెంకటరాజిరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. పరిశ్రమ ఏర్పాటును అడ్డుకోవడానికి అవసరమైతే పార్టీ పక్షానకోర్టులో దావా వేస్తామన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ చిత్తశుద్ధితో పోరాడుతుందన్నారు. ఈ సమావేశంలో గోదాసు పృధ్వీరాజ్, ఎండీ జమీరొద్దీన్, ఎండీ అక్రం, వనం చంద్రశేఖర్, కూనూరు సాయి, సాల్వేరు లింగం, గురుకు శివ, కేశవదాసు వెంకటేశం, బట్టి సంతోష్, లెంకల ప్రవీన్ పాల్గొన్నారు.

అఖిలపక్షం ఆధ్వర్యంలో నేడు బంద్‌కు పిలుపు

సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదనను నిరసిస్తూ అఖిలపక్షం నాయకులు బుధవారం రామన్నపేట బంద్‌కు పిలుపునిచ్చారు. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా దుకాణాలు బంద్‌చేసి పరిశ్రమ ఏర్పాటుపై నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ నిరసన గళం వినిపించాలని కోరారు.

కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ పోరాటం

యాదగిరిగుట్ట: కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పిలుపునిచ్చారు. మంగళవారం యాదగిరిగుట్టలో జరిగిన ఏఐటీయూసీ ఆలేరు నియోజక వర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 31న నిర్వహించనున్న ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలన్నారు. దేశంలో ఆవిర్భవించిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీనన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు పెరబోయిన పెంటయ్య, సీపీఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పల్లె శ్రీనివాస్, నాయకులు కొల్లూరి మల్లేష్, దుద్దూరి రాజు, బొల్ల శ్రీనివాస్, ఇస్తారి, ఆకుల శ్రీనివాస్ చందు నాయక్, సాయినాథ్, పద్మ, అండాలు, వీరమణి, నర్సింహ, కుమార్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎండీ ఇమ్రాన్

హామీలు అమలు చేయాలి

మోత్కూరు : మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో పాలకులు విఫలమయ్యారని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ డి.రాంప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సయ్య, నాగప్ప, సురేష్ గౌడ్, రా ములు, మహబూబ్‌అలీ, కొమురయ్య, సామ య్య, వెంకన్న, మల్లేషం, నగేష్, శ్రీకాంత్, ప్రశాంత్, నర్సయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

కొమురం భీమ్ జయంతి



నివాళులర్పిస్తున్న నాయకులు

మోత్కూరు : కొమురంభీమ్ ఆశయసాధనకు కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం మోత్కూరులో కొమురం భీమ్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో కలిమెల నర్సయ్య, చెరుకు ఉప్పలయ్య, నాగప్ప. సైదులు, మల్లయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం సింథటిక్ కలర్‌తో తినుబండారాల తయారీ

- వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో నాసిరకం సింథటిక్ కలర్‌తో తినుబండారాలు తయారు చేస్తున్న వ్యక్తిని స్థానిక సీఐ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన చిన్న ఆనంద్ నాసిరకమైన సింథటిక్ కలర్ ఉపయోగిస్తూ చెకోడీలు, మిక్చర్‌తో పాటు వివిధ రకాల తినుబండారాలను తయారుచేస్తున్నాడు.విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న పోలీసులు ఆనంద్ ఇంటిని తనిఖీ చేసి వివిధ రకాల సింథటిక్ కలర్ డబ్బాలతో పాటు నలుపు రంగులో సుమారు 5 లీటర్ల నూనె, 34 చెకోడీ ప్యాకెట్లు, 6 మిక్చర్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఆనంద్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ రమేష్ పేర్కొన్నారు.

తల్లీకుమార్తె అదృశ్యం

బొమ్మలరామారం: బంధువు వద్దకు వెళ్లిన తల్లీకుమార్తె అదృశ్యమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి మండలం వీరవెల్లి గ్రామానికి చెందిన చింతాడి త్రినాథరావు తన భార్య భూలక్ష్మి, కుమార్తెను సోమవారం రామలింగంపల్లి గ్రామ శివారులో గల తన బంధువు కొలు ఆరుద్ర వద్ద దింపి వెళ్లాడు. మంగళవారం నాటికి భూలక్ష్మి, ఆమె కుమార్తె ఇంటికి చేరలేదు. దీంతో త్రినాథరావు తన బంధువు కొలు ఆరుద్రను అడిగితే కీసర వైపు వెళ్లారని తెలిపింది. భార్య, కుమార్తె ఆచూకీ దొరక్కపోవడంతో మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. త్రినాథరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ నాగభూషణచారి తెలిపారు.

యువకుడు..

చౌటుప్పల్ రూరల్: గొర్రెల కాపరిగా వచ్చిన యువకుడు అదృశ్యమయ్యాడు. ఈ ఘటన చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామ శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణపేట్ జిల్లా మద్రికల్ మండలం ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన బండారు ఆశప్ప తన కుమారుడు శ్రీకాంత్(18)తో పాటు మరో పది మందితో కలిసి గొర్రెలను మేపుకుంటూ 10 రోజుల క్రితం ఎక్లాస్‌పూర్ నుంచి బయల్దేరారు. సోమవారం రాత్రి చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం శివారులోకి వచ్చి గొర్రెల మందతో స్థావరం ఏర్పాటు చేసుకుని అక్కడే బస చేశారు. అర్ధరాత్రి బహిర్భూమి కోసం వెళ్లిన శ్రీకాంత్ తిరిగి మంద వద్దకు రాలేదు. మంగళశారం ఉదయం వరకు కూడా శ్రీకాంత్ తిరిగి రాకపోవడంతో అతడి తండ్రి ఆశప్ప చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న ఆవుదూడల పట్టివేత

భువనగిరి క్రైం: భువనగిరి నుంచి హైదరాబాద్‌కు ఆవుదూడలను బొలెరో వాహనంలో తరలిస్తుండగా మంగళవారం పట్టణ ఎస్ఐ లక్ష్మీనారాయణ తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పట్టుబడిన పది ఆవుదూడలను హైదరాబాద్‌లోని జియాగూడ గోశాలకు తరలించినట్లు పేర్కొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఎయిడ్స్‌పై అవగాహన

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాతేశ్వరి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం పట్టణ కార్యదర్శిగా ఎంఏ ఇక్బాల్

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో సీపీఎం పట్టణ కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా ఎంఏ ఇక్బాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, బాలరాజు, యాదగిరి, గణేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైల గణపతి రెడ్డి అన్నారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశాన్ని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో పొట్ట యాదమ్మ, గడ్డం ఈశ్వర్, యాదగిరి ఐలయ్య, రాము, సిలివేరి రమేష్, ఎల్లయ్య, ఎల్లమ్మ, పుష్ప, హేమలత, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు నూతన భవనం నిర్మించాలి

భువనగిరి రూరల్ : మండలంలోని బొల్లెపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు నూతన భవనం నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుకుంట్ల బాబురావ్ అన్నారు. మంగళవారం గ్రామంలో కూలిన జిల్లా పరిషత్ పాఠశాలను పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కానుకుంట్ల కొండల్, హరిశంకర్, జిట్టా కృష్ణా రెడ్డి, నాంపల్లి మల్లేశం, సత్యనారాయణ పాల్గొన్నారు.

కడారి సైదులుకు సన్మానం

మోత్కూరు : అడ్డగూడూరు మండలం మానియికుంట గ్రామానికి చెందిన కడారి సైదులు పూర్వ వీఆర్‌ఏగా పని చేస్తూ పదోన్నతిపై జూనియర్ అసిస్టెంట్‌గా మోటకొండూర్ మండలంలో విధులు నిర్వహిస్తున్నాడు. ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో ఎస్‌జీటీలో 29వ ర్యాంకు సాధించి మోత్కూరు మండలంలోని ముశిపట్ల గ్రామంలో ఉపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం మోత్కూరు తహసీల్దార్ కార్యాలయంలో పూర్వ వీఆర్‌ఏల సంఘం ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో వీరన్న, స్వామి, బాలస్వామి, చరణ్, నర్సింహ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ స్టేట్ కౌన్సిల్ సభ్యుడిగా శ్రీనివాస్

ఆలేరురూరల్ : ఆర్యవైశ్య మహాసభ స్టేట్ కౌన్సిల్ సభ్యుడిగా ఆలేరు పట్టణానికి చెందిన సముద్రాల శ్రీనివాస్‌ను నియమిస్తూ మంగళవారం ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు మలగారి శ్రీనివాస్ నియాకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా సంతోష్

రాజాపేట : ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలానికి చెందిన బెజుగం సంతోష్‌కుమార్ నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మంగళవారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్‌కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ, ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు

బొమ్మలరామారం : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం టీయూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె. జంగయ్య ముక్కెర్ల యాదయ్య, సిల్లేరు మహేష్, సుదర్శన్ రెడ్డి, డి.వి ఋషి, భిక్షమయ్య పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ఫారాలను ఉపాధ్యాయులకు అందించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, గడసంతల మధుసూదన్, వీరారెడ్డి, ఉమాశేఖర్, శ్రీపతి నరేందర్, కొడపర్తి సోమయ్య, లోకేష్, రమేష్ పాల్గొన్నారు.

మహిళపై కోతుల దాడి

మోటకొండూర్: మండలవ్యాప్తంగా కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. మంగళవారం మండలంలోని ఆరేగూడెం గ్రామంలో కోతులు మరింత రెచ్చిపోయాయి. గ్రామానికి చెందిన కొల్లూరి లక్ష్మిపై దాడి చేశాయి. కాళ్లు, మెడ, చేతులపై కరిచాయి. కుటుంబ సభ్యులు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స చేయించారు. గత నెల రోజుల్లో 20 మందిపై దాడి చేసినట్లు గ్రామస్తులు వాపోయారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని కోతుల సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.